# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 24 జనవరి, 2025 | పేజీలు : 08


## నేడు భగత్ సింగ్ కాలనీ 2వ ఆవిర్భావ వేడుకలు




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 280లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం ద్వారా ఏర్పడిన భగత్ సింగ్ కాలనీ 2వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, భగత్ సింగ్ కాలనీ రెండో ఆవిర్భావ వేడుకల ను పురస్కరించుకొని ఈ నెల 24న భగత్ సింగ్ కాలనీ లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తిరుపతి, రవి, సింహాద్రి, రమేష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై భారీగుంతలు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రధానరహదారిపై భారీ గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ వాహనదారులను ప్రమాదాల అంచున నిలబెడ్తున్నారని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ గురువారం ప్రకటనలో ఆరోపించారు.మండలకేంద్రంలోని శ్రీపాద కూడలి వద్ద గల రహదారిపై భారీ గుంతల ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.నిరంతరం కాళేశ్వరానికి వచ్చి పోయో వాహనాలు గుంతల్లో పడి వామనాలు చెడిపోతున్నాయని అన్నారు అధికారులు స్పందించి వాహనదారులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని తెలిపారు.

# వరంగల్(తూర్పు) అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ తెలిపారు. నియోజక వర్గ పరిధి లోని 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల తో చేపట్టనున్న సి సి రోడ్ లు ,డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ 7 లో భాగం గా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ 7 లో భాగం గా నిర్మించే సి సి రోడ్ల పనులను అదే డివిజన్ లో రూ 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను గురువారం మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయక పోవడం వల్ల కాంట్రాక్టర్లు వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని, ప్రజల అవసరాలు సమస్యలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని, ఈ పనులు జరిగితేనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఇక ముందు నుండి అభివృద్ధి పనులలో వేగం పెరుగుతుందని, ప్రస్తుతం శంకుస్థాపనలు నిర్వహిస్తున్న తరుణం లో ఆయా కాలనీవాసులు కొన్ని కొత్త పనులకు విజ్ఞప్తులు చేస్తున్నారని ఎప్పటికప్పుడు వాటిని అధికారులు నమోదు చెసుకుంటున్నారని, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, తనతోపాటు మేయర్ కమిషనర్ లు కార్పొరేటర్ల యొక్క సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి ,సోమిశెట్టి ప్రవీణ్, ఈ ఈ శ్రీనివాస్ ,డి ఈ రాజ్ కుమార్, ఏఈ హరికుమార్ ఉన్నారు.

## కొల్లాపూర్‌లో మొసలి ప్రత్యక్షం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపూర్ గ్రామంలో మొసలి ప్రత్యక్షమైంది. గ్రామ శివారు పాకాల వాగు నుండి పొలాల్లోకి వచ్చిన మొసలి గ్రామంలోకి రావడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఉలిక్కిపడి భయాందోళనకు గురయ్యారు. ఇదొక్క మొసలే గ్రామంలోకి వచ్చిందా ఇంకా ఏమైనా వచ్చాయోనన్న ఆందోళనలో గ్రామస్తులు ఉన్నారు. గ్రామస్తులు వెతకడం ప్రారంభించారు. కనపడ్డ ఒక్క మొసలిని గ్రామస్తులు మొదటిసారిగా చూడడంతో ఒక ప్రక్క ఆశ్చర్యానికి గురవుతూ మరోప్రక్క భయాందోళన చెందారు. ఇదిలా ఉండగా గ్రామస్థులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి వచ్చి రేంజెంట్ ఆఫీసర్ సురేష్ ఆధ్వర్యంలో రెస్క్యూ చేసి పాకాల సర్సులో వదిలారు.

## కమిషనర్‌ను కలిసిన నెక్కొండ సిఐ




**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సన్నాయిల శ్రీనివాస్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝానుు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. సందర్భంగా పోలీస్ కమిషనర్ సిఐ సన్నాయిల శ్రీనివాస్ తో మాట్లాడుతూ, రాబోయే రోజులు క్లిష్టమైనవని స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికల కమిషనర్ ప్రభుత్వం నిర్వహించే ఆలోచనలో ఉన్నారని, తరుణంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.

# ఎవరూ ఆందోళన చెందొద్దు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఎవరు ఆందోళన చెందొద్దు, లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ, అర్హులు అందరికి పథకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో జరిగిన సభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనుందన్నారు. అర్హులకు పై పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక జరగనుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లతో కొత్త ధరఖాస్తులు, ఆలాగే సర్వేలో సేకరించిన వివరాలను మేరకు రూపొందించిన జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. ఇది అర్హుల తుది జాబితా కాదని, కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్‌డిఓ గోపిరాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గాదెపాక రాంచందర్, తహశీల్దార్ హుస్సేన్ డిసిఎస్ఓ సరస్వతి పాల్గొన్నారు.

**దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు**

ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయాలని రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. ధర్మకంచె మినీ స్టేడియంలో డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి పరిశీలించారు.

# 'ములుగు'లో వ్యతిరేకత లేదు..

**కలెక్టర్ దివాకర టిఎస్**



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని, లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న అపోహలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పస్రా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన గ్రామసభకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులు కాని గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని తొలి జాబితాలు ప్రకటించడం జరుగుతుందని, పూర్తి పరిశీలన అనంతరమే తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని, నిజమైన అర్హులను గుర్తించిన అనంతరమే గ్రామసభలలో పేర్లను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎంపిడిఓ జోహార్‌రెడ్డి, తహసీల్దారు సృజన్, అధికారులు పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/రేగోడ్:** అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు గురువారం రేగోడు మండలం లో ని సిందోల్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకంలో సాగుకు లేని భూములను తొలగించామని సాగు భూములకే రైతు భరోసా అందుతుందని అన్నారు ప్రభుత్వ ఉద్దేశమని విధంగానే జాబితాలు తయరు చేశామని తెలిపారు ఇప్పటికే ప్రభుత్వం గృహలకు ఉచిత విద్యుత్ సబ్సిడీ గ్యాస్ రెండు లక్షల లోపు రుణాలు అమలు చేయడం జరిగిందని అన్నారు.

## టెక్నాలజీ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వరంగల్‌లోని కిట్స్ క్యాంపస్ లోని సెమినార్‌హాలులో గురువారం మేనేజ్‌మెంటు 4.0, టెక్నాలజీ మేనేజ్‌మెంటు అండ్ కేస్ స్టడీస్ అనే అంశంపై విద్యార్థుల సాంకేతిక మేనేజ్‌మెంటు నైపుణ్యాభివృద్ధి సామర్థ్యాలపై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఏఆర్ ఆర్యశ్రీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, గ్లోబల్ ట్రైనర్, విజిటింగ్ ప్రొఫెసర్ రమేశ్ వేముగంటి మాట్లాడారు.మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ లక్ష్మీ కాంతరావు, కోశాధికారి నారాయణ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ సతీష్‌కుమార్, కిట్స్ అసోసియేట్ ప్రొఫెసర్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ సురేందర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్‌ఓ డాక్టర్ ప్రభాకరాచారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్లు, ఎంబీఏ అధ్యాపకులు, ఎంబీఏ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రత్నాకర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డాక్టర్ శశాంక్, డాక్టర్ జైపాల్, త్రివేణి, కిట్స్ వరంగల్ 130 మంది ఎంబీఏ, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు క్రికెట్ పోటీలకు కడియం రాక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శుక్రవారం ఫైనల్‌కు చేరుకోవడంతో ఫైనల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించేందుకు స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని నిర్వాహకులు బజ్జూరి మణికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్ లో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన రేణుకుంట్ల నరేష్ కుటుంబాన్ని గురువారం ఎమ్మార్పీఎస్ టీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ కోర్ కమిటీ సభ్యులు ఈదునూరి యాకయ్య మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ కన్నా, భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీజిల్లానాయకులుఅంబాలా శ్రీనివాస్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ, మలహర్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ, మండల నాయకులు అల్లకొండ సారయ్య మాదిగ, రేణుకుంట్లరవి,పసులకుమార్,నోముల స్పర్జన్‌రాజ్ పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి రాజ్యాంగం పవిత్రమైనది

**ప్రజాపక్షం/నర్సంపేట :** దేశంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచనలతో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం గురువారం నర్సంపేట పట్టణంలో జనవరి 11 నుండి 25 వరకు సంవిధాన్ గౌరవ అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి భారతీయ పౌరుడు కి రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలియజేసే ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని వల్లబ్ నగర్ ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికినివాళులర్పించారు.గూడూరు సందీప్ మాట్లాడుతూ భారత నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించిందన్నారు. రవీంద్రచారి, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకీస విష్ణువ్ష్ కుమార్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అన్వేష్,సీనియర్ కాసుల నాగేంద్రబాబుఉన్నారు.

# గెలుపోటములు సమదృష్టితో చూడాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** గెలుపు ఓటములను సమదృష్టితో స్వీకరించాలని రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో క్రీడా పేరుతో నిర్వహించే వార్షిక క్రీడోత్సవాలలో ముఖ్య అతిథిగా క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములను సమ దృష్టితో స్వీకరించాలని క్రీడలు విద్రార్థుల్లో శారీరక దేహ దారుఢ్యం,మానసికోల్లాసంతో పాటు మంచి ఆరోగ్యాన్నిస్తాయని అన్నారు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత నిస్తూ విద్యార్థులను రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని అన్నారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,మండల విద్యాధికారి ప్రకాష్ బాబు,సబ్ ఇన్స్‌పెక్టర్ అమూల్య,మాజీ జడ్పిటీసి గుడాల అరుణ,మాజీ ఎంపిటీసి ఆకుతోట సుదాకర్,పాఠశాల ప్రధానోపాద్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం

**ప్రజాపక్షం/వాజేడు:** ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం అని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే స్థానిక సంస్థల్లో ఎన్నికలు జరిగే విధానాన్ని తెలిపేందుకు (విద్యార్థుల చేత మాక్ పోలింగ్) నిర్వహించే కార్యక్రమంలో ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర రావు గురువారం పాల్గొని మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం అని, దేశంలో ప్రజా ప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారని, ఎన్నిక విధానం మాత్రం పరిధిని బట్టి మారుతుందని, మూడు రోజులు జరిగే ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ ఉపసంహరణ, ఎన్నికలు, ఎన్నికల ఫలితాలు అనే అంచెలుగా జరుగుతుందని విద్యార్థులకు తెలియజేసి పాఠశాలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. విద్యార్థులు మాక్ పోలింగ్ లో పాల్గొని భవిష్యత్తులో సమాజం మెచ్చే ప్రజా ప్రతినిధులుగా మారాలని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పొరిక స్వరూప్ సింగ్, ఉపాధ్యాయులు మల్లయ్య, ఆనంద్, రవి, శ్రీకాంత్, కుమార్ బాబు, ప్రభాకర్, రాజేష్, వశ్య, అమ్మాజీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## నల్లు శ్రీకాంత్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/మరిపెడ:** జిలాలోని మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నల్లు శ్రీకాంత్‌రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి నల్లు పద్మ(60) బుధవారం అనారోగ్య కారణంతో మృతి చెందారు. రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిని పరామర్శించిన పద్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు నల్లు అశోక్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి వెంట ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జిల్లా డిసిసిబి చైర్మన్ తాళ్ళూరి బ్రహ్మయ్య, నూకల అభినవ్‌రెడ్డి, పానుగోత్ రాంలాల్, గంధసిరి అంబరీష,కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్ రెడ్డి, ఖమ్మం జిల్లానాయకులు కళ్ళెం జానారెడ్డి నివాళులర్పించారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద బోయినైలమల్లు, కొట వెంకట్‌రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాసరెడ్డి, కుడితి వెంకట్‌రెడ్డి,ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, గుగులోత్ రవినాయక్, రామసహాయం రఘునందన్‌రెడ్డి, కుడితినర్సింహారెడ్డి తదితరులు పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

## శ్రీకాంత్‌కు వీల్ చైర్ పంపిణీ




**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్ కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు వెన్నుపూస విరిగిపోయి రెండు కాళ్లు చచ్చు పడిపోవడం జరిగింది. తనకున్న వీల్ చైర్ పని చేయకపోవడంతో సిఐ దృష్టికి తీసుకురగా వెంటనే స్పందించి సేవా దృక్పథంతో బచ్చు రవిచంద్రను సంప్రదించగా, వెంటనే శ్యామల్ శ్రీకాంత్ కొరకు వీల్ చైర్ తెప్పించి వెంకటాపురం మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ చేతుల మీదుగా శ్యామల శ్రీకాంత్‌కు వీల్‌చైర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు రవిచందర్, చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, వనపర్తి రవీందర్, ఏఎస్ఐ రామచంద్రు, కానిస్టేబుల్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** యువత అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొని గెలుపొందిన గట్టికల్, రాయపర్తి జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయనీ అన్నారు. మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు చెవ్వు కాశి నాథం, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, దాతలు బిల్లా సుభాష్ రెడ్డి, అల్లాడి సతీష్, గుడ్ల గంగన్న, పోగులకొండ వేణు, కుంట ప్రభాకర్, శివ, ఐత రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతుల్లో ఆనందం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పోలెండ్ సీడ్స్ కంపెనీ వారి సుచిత్ర మిర్చి రకం అధికి దిగుబడినిస్తూ రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపుతుందని కంపెని సేల్స్ అధికారి శివాజి,డిస్ట్రిబ్యూటర్ కట్కం అశోక్ అన్నారు.గురువారం మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన రైతు దుర్గం మల్లయ్య మిర్చి తోటలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలెండ్ సీడ్స్ కంపెనీ వారి సుచిత్ర రకం మిర్చి పంట ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని దీనికి రైతు మల్లయ్య తోట సాక్షి అన్నారు.అధిక దిగుబడితో పాటు గింజ శాతం అధికంగా ఉండి మార్కెట్‌లో మంచి డిమాండ్ పలుకుతుందని అన్నారు.రాబోవు రోజుల్లో రైతులు సాగు దిశగా అడుగులు వేసి అధిక లాభాలు పొందాలని అన్నారు.ఈ సందర్భంగా రైతు ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన జలగం లావణ్య రవి దంపతుల కుమారుడు అన్వేష్ న్యూమోనియా, గుండె సంబంధిత వ్యాధి తో బాధపడుతుండగా అన్వేష్ వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబానికి గురువారం చేయూత ఫౌండేషన్ సభ్యులు ఐదు వెల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో వున్నా ప్రజలకూ అండగా నిలిచి చేయూత నివ్వడంమే ఫౌండేషన్ ధ్యేయం అని అన్నారు. బడుగు బహీనవర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న చేయూత ఫౌండేషన్ ప్రతినిధులకు అన్వేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఐత సంపత్, ఐత మారుతి, ఐత శ్రీనివాస్, ఐత మల్లేష్, నల్ల యాకయ్య, ఐత బాబు, ఐత రాజు, ఐత రమేష్ బాబు, ఐత నరేష్, ఐత భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు విరాళం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జనవరి 26న పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించే ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించేందుకు దాతలు విరాళం అందించారు.ప్రభుత్వ ఉన్నతపాఠశాలకువిద్యార్థులకోసం రూ.6000, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం రూ.2000 రూపాయలు అందించారు. విరాళం అందించిన వారిలో బొజ్జ సురేందర్, యం.సాని శ్రీధర్, భూమా మేస్త్ర రమేష్, నోముల శ్రీనివాస్, అడ్డగుడి రవి లు ఉన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగు అనిల్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు రమేష్, పిఈటి కుమార స్వామి, ఉపాధ్యాయులు తాళ్లపల్లి శ్రీనివాస్, సురేష్, రహీం, తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్/ఖిలా వరంగల్:** నగరంలోని బట్టల బజరులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఈవో రత్నాకర్‌రెడ్డి, ప్రధాన అర్చకుడు పరాశారం శ్రీనివాసచార్యులు హన్మకొండ రాంనగర్‌లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మంత్రికి వెంకటేశ్వరస్వామి తీర్థ ప్రసాదాలను అందించి శాలువాతో సన్మానించి వేదాశీర్వచనం చేశారు. ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మంత్రి కొండా సురేఖకు తెలిపారు. ఫిబ్రవరి 4న కల్యాణోత్సవం, 5న రథోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో దేవాలయానికి సమకూరిన నూతన రథాలను బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రారంభించాలని మంత్రిని కోరారు. భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లను మంత్రి సురేఖ ఆరా తీశారు. భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ సిబ్బందికి మంత్రి సూచించారు.






## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

### కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి

**ప్రజాపక్షం, కమలాపూర్:** మండలంలోని మర్రిపల్లి గూడెం, శ్రీరాములపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అనే ఈ నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఒక్క పేదవాడికి ఇల్లుగాని, రేషన్ కార్డు గాని ఇచ్చిన దాఖలాలు లేవని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల తర్వాత ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాడని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బిఆర్ఎస్ ప్రభుత్వం దివాలా తీయించి వెళ్ళిపోతే ఇచ్చి మాట నిలబెట్టుకోవడానికి సిఎం రేవంత్ రెడ్డి చాలా కష్టపడుతున్నారని తెలిపారు. నిజమైన అర్హులకు దక్కవలసిన ఈ పథకాలు అర్హత లేనివారు ఆశించి భంగపడవద్దని సూచించారు. పథకాల అమలులో మనకు ఏ సమస్య వచ్చిన మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు గట్టు శ్రీధర్ గౌడ్, చకిలం దయాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విష్ణుదాస్ వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వాయి పాపన్న కోట అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన



**ప్రజాపక్షం, కమలాపూర్ :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సర్వాయి పాపన్న కోట, అటవీ ప్రాంతంలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి శంఖుస్థాపన చేయనున్నాడని, కమలాపూర్ మండల గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్ కోరారు.

# జాబితాలో అనర్హులపై ప్రజల ఆగ్రహం

### తుది జాబితా కాదని అధికారులు




**ప్రజాపక్షం/దంతాలపల్లి:** ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు పథకాలపై నిర్వహిస్తున్న గ్రామసభల్లో అధికారులపై ప్రశ్నల వర్షం పడుతోంది. అనర్హులకు జాబితాలో పేరు రావడంతోపాటు స్థానికంగా అందుబాటులో లేనివారి పేర్లు జాబితాలో రావడం పట్ల గ్రామస్తులు గ్రామసభల్లో ఆగ్రాహం వ్యక్తం చేయడంతొపాటు అధికారులకు నిలదితకు ముందుకెళుతున్నారు. మండలంలోని రేపోఫణి,పెద్ద ముప్పారం, దాట్ల, లక్ష్మీపూరం, తదితర గ్రామల్లో గురువారం ఆత్మీయ ఇందిరమ్మ బరోసా, రైతు బరోసా, కొత్త రేషన్కార్డులు, ఇందిరమ్మింండ్లపై అబ్ధిదారులు నివేదికలపై గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామసంచాయతీ ప్రత్యేక అధికారి తాహసిల్ధార్ చంద్రరాజేశ్వర్, అధ్యక్షతన సాగిన గ్రామసభలకు పిఎసిఎస్ చెర్మన్ సంపేట రాములు, తొర్రూరు మర్కెట్ కమీటి చెర్మన్ గుగులోతు భటునాయక్, పాల్గొన్నారు. గ్రామసభల్లో వెల్లడించిన జాబితతాలోని పేర్లు తుది జాబితా కాదని. ముసాయిద జాబితా మాత్రమేనని అధికారులు చెప్పడంతో జాబితాల్లో పేర్లు రానివారు దరఖాస్తులు ఇచ్చేందుకు ఎగబడ్డారు.రోజు వారిగా లబ్ధిదారులనుండి దరఖాస్తులను స్వీకరిజ్తామని అధికారులు తెలిపారు, ఈ గ్రామసభల్లో పిఎసిస్ చెర్మన్ సంపేట రాము, తొర్రూరు మర్కెట్ కమిటి చెర్మన్ గుగులోతు భట్టునాయక్, జిల్లా నాయకులు కోమ్మినేని రవిందర్, యుత్ అధ్యాక్షులు సంపేట సురేష్, గుండాల అవిలయ్య, వీరన్న, యకాంబరాం తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్తులకు ప్రభుత్వం అండ

### ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మేర కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా మేరు సంఘం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గురువారం నర్సంపేట మేరు సంఘం భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మేరు కులస్తులు పేదరికంలో ఉన్నారని, వారికి ప్రభుత్వ పథకాలలో సరైన అవకాశాలు కల్పిస్తామని, నర్సంపేటలో మేరు సంఘం భవనం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేస్తానని, అలాగే వారికి కుట్టు మిషన్లు ఇప్పించడం తోపాటు, ఇందిరమ్మ ఇళ్లలోను ప్రాధాన్యతను కల్పిస్తామన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టుపని మేరు సంఘాలకు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. మేరు సంఘం నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, బోలకొండ రవితేజ, గూడూరు బాలాజీ, కర్నె రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి,జిల్లా ముఖ్య సలహాదారుడు గట్ల నాగేశ్వర్ రావు, వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట పట్టణ, మండల మేరు సంఘం అధ్యక్షులు రామగిరి రవికుమార్, ఓడపల్లి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శు లు గట్ల రజనీకాంత్, మొలుగూరి వెంకటేశ్వర్లు, కోశాధికారులు కర్నె రాజు,గంగాపురం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేల తోడ్పడుతుందని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను గొల్ల కురుమలతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కు రవి, పోతారబోయిన చంద్రమౌళి, జక్కు వెంకటేశ్వర్లు, కుక్కల అశోక్, కుండే రాజ్ కుమార్, బోల్లబోయిన రామచందర్, స్వామి, ఉడుగుల రమేష్ పాల్గొన్నారు.

# ఆర్డివో ఆఫీస్ ముందు ఇటుక బట్టి కార్మికులు ధర్నా




**ప్రజాపక్షం / నర్సంపేట :** ఇటుక బట్టి కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సంపేటలో ఆర్డివో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఆర్డివోకు వివిధ డిమాండ్లతో కూడిన మెమోరండం ఆందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ చలి అనక వానకా ఎండనక అనునిత్యం మట్టిని పిస్కి మట్టి నీళ్లను తాగుతూ మట్టి మనుషుల వేతనాలను పెంచాలని 2024 డిసెంబర్ 18 వ తారీఖున ఇటుక బట్టే యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు యాజమాన్యాల వైపు నుంచి ఎలాంటి స్పందన లేదని యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కార్మికులు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని వెయ్యిటికల తయారీకి 1300 రూపాయలు ఇవ్వాలని లక్ష ఇటుకల తయారీకి ఐదు వేల రూపాయల బోనస్ను పండుగ మామూలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగల కుమార్, నాయకులు గొర్రె ప్రదీప్, సూరయ్య, రవీందర్ ,శైలజ, కర్ణాకర్ ,ప్రసాద్, మహేందర్ ,సాంబయ్య, లక్ష్మి , రజిత, భీమ గాని మల్లయ్య, రాజు, శైలజ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

**ప్రజాపక్షం/జఫర్గడ్:** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఏఈ పి శంకర్ అన్నారు. గురువారం స్టేసన్ఘనపూర్ మండల పరిధిలోని 33/11 కేవీ మీదికొండ విద్యుత్ ఉపకేంద్రంలో ఆపరేషన్ డీఈ రాంబాబు ఆదేశాల మేరకు కొత్తపల్లి గ్రామానికి వ్యవసాయేతర విద్యుత్లైన్ ఏర్పాటుచేసి ప్రత్యేక ఫీడర్ను ఘనపూర్ ఏఈ పి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీదికొండ, కొత్తపల్లి గ్రామాల ప్రజలకు ఇకనుండి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఘనపూర్ డీఈ రాంబాబు ఆధ్వర్యంలో ఘనపూర్ మండల పరిధిలోని అన్ని విద్యుత్ సమస్యలు త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ అల్లం సదన్, అసిస్టెంట్ లైన్మెన్ ఎస్ అశోక్కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ శౌర్య దినం

**ప్రజాపక్షం/ నర్సంపేట:** భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీర నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని, ఆయన నుండి ఒక సాహసోపేతమైన స్ఫూర్తిని తీసుకోవాలని, అదే విధంగా దేశభక్తిని అలవర్చుకోవాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ శౌర్య దినం వేడుకల్లో ఆయన పాల్గొని నేతాజి చిత్రాపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.రియాజుద్దీన్, భవానీ చంద్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్ చౌదరి, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి, రాజేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణం 21 డివిజన్లో 128 వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నివాళులర్పించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్ర పోరాటయోధుడు సుభాష్ చంద్రబోస్ అని, భారత స్వాతంత్రం కోసం నేతాజీ చేసిన పోరాటం, త్యాగం మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి, 21 డివిజన్ కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అజ్మీరా శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్ పాష, ఆడెపు రమాదేవి, తక్కళ్లపెల్లి రమాదేవి, గద్ద జ్యోతి, వేల్పుల దేశి లక్ష్మి , వజినపెల్లి శారదా వెంకటేశ్వర్లు, 21 డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్, రామగోని సుధాకర్, ఎర్ర జగన్మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్, పాలాయి అభినవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పిఓడబ్ల్యు విలీన మహా సభను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేటపట్టణం లోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పీవోడబ్ల్యూ విలీన మహసభను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రికను గురువారం పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూలక్క మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలో పసిపిల్లల నుంచి పండు ముసలి వాళ్ళ వరకు అత్యాచారాలు హత్యలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ ప్రభుత్వం ఉన్నవాళ్లకి, అధికారులకు, పాలకులకి చుట్టాలుగా మారాయేతప్పా బీదవారికి ముఖ్యంగా దళిత ఎస్సి, ఎస్టీ మైనార్టీ మహిళలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మతం ముసుగులో హిందుత్వ మతపేరిత ఘర్షణలు చేస్తూ అమాయక ప్రజలను హతమారుస్తున్నారు. అందులో భాగంగానే మణిపూర్లో కుకీతకు సంబంధించిన మహిళను వివస్త్రాలను చేసి వారిపై అత్యాచారం చేసి చంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏడో గ్యారెంటీ అయినా ప్రజాస్వామ్యం అర్థమే మారిందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో కానీ, రాష్ట్రంలో గాని మహిళలపై జరుగుతున్నటువంటి దుర్మార్గాలపైన బలమైన పోరాటాలు నిర్వహించటానికి ఈ రెండు విప్లవ సంస్థల ప్రగతిశీల మహిళా సంఘం ఐక్యతగా సదస్సు ఉపయోగపడుతుందని, బలమైన ఉద్యమాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు శైలజ, సౌందర్య, మౌనిక, జ్యోతి, మల్ల శైలజ, సులోచన, రజిత, ప్రమీల, సువర్ణ, విజయ, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

## స్టీల్ బ్యాంకు ఏర్పాటు అభినందనీయం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండల కేంద్రంలోని సుజాత పాఠశాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించ దానికి స్టీల్ బ్యాంకు ఏర్పాటుచేయడం అభినందనీయమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. స్టీల్ బ్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ హాజరై ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ.. పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యావరణహిత కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నియంత్రణకు వాడకాన్ని తగ్గించుటకు స్టీల్ బ్యాంకు ఏర్పాటుచేయడం చాలా సంతోషించదగ్గ విసయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతా రాం కర్ణ మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా అనేక పర్యావరణ రహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెట్లు నాటడం వాటిని సంరక్షించడం ప్రతి సంవత్సరం 1500 మట్టి వినాయక విగ్రహాలు తయారుచేసి ఉచితంగా పంపిణీ చేయడం, పేపర్ కైట్స్, కాలుష్య రహిత దీపావళి, హోళీ, ధరిత్రి దినోత్సవం, జల సంరక్షణ, ఇంకుడు గుంతల కార్యక్రమాలు నిర్వహిస్తూ సుమారు 60 వేల అవార్డులు, రివార్డులు సాధించామన్నారు.వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయుడు నాగరాజు పాల్గొన్నారు.

## కెయు ప్రిన్సిపాల్ సురేష్‌లాల్‌ని కలిసిన విద్యార్థి సేన

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీలో ప్రిన్సిపాల్ సురేష్ లాల్ ని సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. రెండు రోజుల క్రితం కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ విద్యార్థి సేన కమిటీల నియామకం ఏర్పాటు చేయగా అందులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ సురేష్ లాల్‌ని సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు కలిశారు.సేవాలాల్ సేన హన్మకొండ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్,సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు సుమన్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ ప్రెసిడెంట్ వీరన్న నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ నాయక్, సెక్రెటరీ రాకేష్ నాయక్, ఉపాధ్యక్షులు రాజు నాయక్, కో కన్వీనర్ తదితరులున్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/పర్వతగిరి:** కాంగ్రెస్ కార్యకర్తలు సర్వేలో అధికారులతో కలిసి భాగస్వాములు కావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్‌నగర్, చౌటపల్లిల్లో ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగరాజు మాట్లాడారు. జాబితాలో పేరులేని పథకాలకు అర్హులైన లబ్దిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్ కల్పన, ఎంపీడీఓ శంకర్‌నాయక్, తహసీల్దారు వెంకటస్వామి, ఏసీపీ తిరుపతి, చౌటపల్లి ప్యాక్స్ ఛైర్మన్ గొర్రె దేవేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ విక్రమ్, ఉన్నారు.

# కళాకారుడి కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/పర్వతగిరి:** రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ, భాష సాంస్కృతిక శాఖ, దేవాదాయ శాఖ, చలనచిత్ర ప్రముఖ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి ప్రభుత్వ ఆమోదిత చిందు యక్షగానం కళాకారుడు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన గడ్డం సైదులు పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం సైదులును పరామర్శించిఆర్థికసాయం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామాయణ, మహాభారతం వంటి యక్షగాన ప్రదర్శనలతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, చైతన్య సదస్సు, తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ, దేవాదాయ శాఖ, చలనచిత్ర, ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన బృందంగా 4 దశాబ్దాలుగా సైదులు అనేక ప్రదర్శనలు చేశారు. గత పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వంలో ఏ ఒక్క రోజు గుర్తింపు ఇచ్చింది లేదన్నారు. ప్రస్తుత పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తుంపు పొందే అవార్డును అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా త్వరలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనల్‌రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొనికి కొమురయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు కత్తుల శ్రీనివాస్, ఇందిరమ్మఇళ్ల కమిటీ మెంబర్ కత్తుల శ్రీశైలం ఉన్నారు.

# మాతంగి ఉప్పలయ్య కుటుంబానికి సాయం



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన మాతంగి ఉప్పలయ్య ఇటీవలే మరణించారు. వారికుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌సి సెల్ కోఆర్డినేటర్ కొయ్యడ మహేందర్ వారికుటుంబసభ్యులను పరామర్శించి ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారికుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు కార్యక్రమంలో మాజీసర్పంచ్ రవిందర్,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జాని,కళ్యాణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు

**ప్రజాపక్షం/చిట్యాల:** అర్హులైన లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు అందిస్తామని కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించి ఎంపిక చేసిన పేర్లలో అర్హులుగా లేని వారి పేర్లు ఉంటే తీసివేయడం జరుగుతుందన్నారు.అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, టిడబ్ల్యూటి చిన్నయ్య,ఎంపీడీవో తౌడపునూరి జయశ్రీ,వెటర్నరీ ఏడిఈ వెంకన్న, ఆర్ఎన్ఆర్, ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఆర్ఐ భాస్కర్ల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఏకు రవీందర్, కామిడీ రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేద కూలీలకు యేట రూ.12 వేలు

**ప్రజాపక్షం/రేగొండ:** భూమిలేని నిరుపేద కూలీలకు ఏటా రూ.12 వేలు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఉమ్మడి రేగొండ మండలంలోని కొత్తపల్లి బి, చెన్నాపూర్ గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తుల వరకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు అయిన. ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ను అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. త్వరలోనే సన్నబియ్యం అందిస్తామని అన్నారు. గత పది సంవత్సరాల నుండి టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులు అందించలేదని ఆరోపించారు. ఇప్పటినుండి అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. రేషన్ కార్డును స్మార్ట్ కార్డు రూపంలో ఇస్తున్నామని, అదే కార్డు రేషన్ సరుకుల కోసం, మహిళలకు బస్సు పాస్ కోసం, ఇతర సంక్షేమ పథకాల కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇప్పుడు రేషన్ కార్డు రాణి ప్రజలు ఆందోళన చెందద్దని దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద 5000 అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతి పంటకు 6 వేలు అందిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేసారని ఆరోపించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ శ్వేతారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, గోరి కొత్తపల్లి తహసిల్దార్ వీరభద్రం, వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంగిటి సుధాకర్, కొడగాని తిరుపతి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దోకుల రాజేందర్ తదితరులున్నారు.

# 25న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** దళిత బహుజన ఫ్రంట్ నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ కోరారు. ఈ నెల 25 న హసన్‌పర్తి మండలం ఎర్ర గట్టు గుట్ట కళ్యాణ మండపంలో 75 ఏండ్ల భారత రాజ్యాంగ ఉత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు నిర్వహణకు సన్నద్ధమైందన్నారు. గురువారం దేవన్నపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా వరంగల్ యంపి కడియం కావ్య, ఆత్మీయ అతిధులుగా రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రత్యేక అతిధులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,పశ్చిమ ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి, ప్రొఫెసర్లు, డిబిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందని అన్నారు.డిబిఎఫ్ నాయకులు ఇసంపల్లి కిరణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు చుంచు సరేష్,నాయకులు సిహెచ్ కుమార్,పోలేపల్లి అయిలయ్య,సుబ్బరాజు, సందేల హరికృష్ణ, కనుకయ్య,రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి గురువారం ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంఎల్‌సి ప్రొ.కొదండరామ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదని, ఒక కాళేశ్వరం ప్రాజెక్టు అప్పులే సంవత్సరానిక 13వేల కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు అప్పుల్లోనే కొనసాగుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు అమలులో ఆటంకాలు, అవాంతరాలు తలెత్తుతున్నాయన్నారు. ఇంత ఇబ్బందులో రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో సుమారు 27లక్షల కుటుంబాలకు ఇండ్లు అవసరముందని, వారికి పక్కా ఇండ్లు సమకూర్చాల్సిన ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒకేసారి ఇవ్వడం సాధ్యం కాదని, ప్రజలు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగాలని కోరుకుంటున్నారన్నారు. ఈఅంశంపై సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధాంతం పట్ల నిబద్ధత గల ఉద్యమకారుడు ప్రభాకర్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:**నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాటం చేసిన నిబద్ధత గల ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ అని ఎంఎల్‌సి కోదండరామ్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారంలో ఇటీవల మృతిచెందిన ప్రభాకర్ సంతాపసభలో పాల్గొన్నారు. బహుజన ఉద్యమాలలో ప్రభాకర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తీరును గుర్తుచేసారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ స్థాయిల్లో పోరాటం స్మరించుకున్నారు. బహుజన ఉద్యమాలు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన కృషిని ఒక పుస్తకరూపంలో తీసుకురావాలని సూచించారు. గతేడాది ప్రభాకర్ తన భార్య జ్యోతిని కోల్పోయారని, తన ఇద్దరు ఆడపిల్లలు తల్లిదండ్రులు లేక బాధపడుతున్నారని అన్నారు. వారికి ఆయనతో కలిసి నడిచిన వారు అండగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ జడ్‌పి ఛైర్మన్ సుధీర్, నాయకులు లక్కారెడ్డి, ద్యాగల సారయ్య, వంగ రవి, నరసింహస్వామి, కొలుగూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధసంక్షేమపథకాలను ఇప్పిస్తానని చెప్పి వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో కొంతమంది నాయకులు మాయమాటలు చెప్పి దాదాపుగా 10 నుండి 20 ఇరువై వేల రూపాయలవరకు వసూలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీజడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు పీచర గ్రామంలోని గ్రామపంచాయితీ సమీపంలో ఏర్పాటు చేసిని విలేకరుల సమావేవంలో మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ పీచర గ్రామపంచాయితీ గ్రామపంచాయితీ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలపై వేలేరు మండలంపిడిఒ లక్ష్మి ప్రసన్న రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలలో దరఖాస్తులు సమర్పించిన వారివివరాలను గూర్చి తెలియజేశారు.

# చదువుకున్న పాఠశాలకు సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** తాను చదువుకున్న పాఠశాలకు రూ.3లక్షల వ్యయంతో వేదిక ప్లైకప్పు నిర్మించి సేవలు అందించడం అభినందనీయమని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పూర్వ విద్యార్థి బొడ్డ సత్యనారాయణశారద వారి తల్లిదండ్రులు బొడ్డ శాంతలక్ష్మి రంగనాయకులు జ్ఞాపకార్థం సుమారు రూ.3లక్షల వ్యయంతో పాఠశాల వేదికకు ప్లైకప్పు నిర్మాణాన్ని ఇల్లూరి రమణగుప్త, బాలవికాస్ బాధ్యులు తిరుపతితో కలిసి డిఇఒ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా వారు సేవలు అందించడం గొప్పవిషయమని, వారిసేవలు అమూల్యమైనవని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదిగిన ప్రతి విద్యార్థి, ఎన్ఆర్ఐలు ఆయా పాఠశాలల అభివృద్ధికి ఇతోధికంగా సేవలు అందించాలని డిఇఒ పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న పూర్వ విద్యార్థిని పాఠశాలకు సేవలు అందించేందుకు కృషి చేసిన డిఎస్ఒ అప్పారావునుహెచ్ఎం భూక్య సిరినాయక్ కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయబృందంకేదాసు వాసుదేవ్, శ్రీరామ్, భరత్ వ్యాస్, మాధవి, లత, రాంమోహన్‌రావు, శ్రీదేవి, కళ్యాణి, శోభ, పద్మావతి, శ్రీధర్ పాల్గొన్నారు.

# గ్రామసభల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో నాలుగు పథకాలు అమలుచేసేందుకు గ్రామసభల పేరుతో పోలీసులను వెంటబెట్టుకొని గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజల్ని మభ్యపెడుతూ మోసం చేస్తుందని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు దీక్ష పేరుతో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజయ్య విచ్చేసి దీక్షలో పాల్గొని ప్రభుత్వంపై ఆయన



నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలుకునోచుకోలేదని ఆరోపించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్న విషయాన్ని ప్రజలు నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, మాజీ జెడ్పీటీసీ కట్ట మనోజ్‌రెడ్డి, కొర్ర రాజేందర్ నాయక్, గూడ కిరణ్, దుబ్బాక హరీష్, నాయకులు రమ్య, మమత, అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని ఆదర్శ హైస్కూల్‌లో జిల్లా రవాణ అధికారి జీవీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

**ప్రజాపక్షం/చిట్యాల :** మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మనీష్ గురువారం మృతి చెందగ మృతుని తండ్ర రాజ్ కుమార్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తన చిన్న కుమారుడు అయిన మనీష్ విశ్వకర్మ(27) సంవత్సరాలు అతడికి గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఉత్తర ప్రదేశ్‌కి చెందిన చాందినితో పెళ్లి జరుగగా ఆమె చల్లగరిగకు వచ్చి 15 రోజులు ఉండి ఇంట్లో వారికి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోగా భార్య వెళ్ళినప్పటి నుండి మానసిక ఉన్మాదంతో మనీష్ బుధవారం రాత్రి ఎదో గుర్తు తెలియని పురుగుల మందు తాగగా వెంటనే చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగ చికిత్స పొందూచు గురువారం ఉదయం మరణించినాడని మృతుడి తండ్రి రాజ్ కుమార్ ఇచ్చిన దరఖాస్తూ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గన్నమనేని శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఉపాధ్యాయ బృందంతో కలిసి సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ గొప్ప మహనీయుడని ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం బాలకృష్ణ, తిరుమల్ రావు, కర్నాజి, యుగంధర్, రాజు, ఉమాదేవి, రమేష్, ఉమా, రమేష్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామసభను అడ్డుకోవడం అవివేకం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న గ్రామసభను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయడం అవివేకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, పట్టణ కమిటి అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, మండల కార్యదర్శి భార్గవ్‌లు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అందించేందుకు ఏర్పాటుచేసిన గ్రామసభలను బీఆర్ఎస్, బీజేపి, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు ఆ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కావాలనే



కార్యకర్తల చేత సభలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మారం శ్రీనివాస్, పన్నీరు వెంకన్న, ఎండీ సలీం, ఆకుల నాగరాజు, గుడ్ల వెంకన్న, సలేంద్ర శ్రీనివాస్, పెనుగొండ రమేష్, మామిండ్ల యాకయ్య, కొండరి రాములు, అంజిరావు, వెంకటేశ్వర్లు, సోంమల్లయ్య, శ్రీధర్, ఎల్లేష్ కుమార్, అంగిడి ఎల్లయ్య, కుమార్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్యశాఖ అధికారి మధుసూదన్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో మరియు పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివ



రాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ల పేర్లు, స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేసి ఉంచాలని తెలియజేశారు. అర్హత అలిగైన సిబ్బందిని మాత్రమే ఆసుపత్రులలో నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్‌లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్‌లైన్‌లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు రికార్డ్సను పరిశీలించి సిజేరిన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్ మరియు సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజాపక్షం/టేకుమట్ల : టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎసై గా బాధ్యతలు చేపట్టిన ఎసై దాసరి సుధాకర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచం అందజేసి శాలువాతో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎ



మ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ, మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్, మండల గౌరవధ్యక్షులు మచ్చ సారయ్య, మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య, మండల ఉపాధ్యక్షులు బోయిని క్రిష్టయ్య, సంయుక్త కార్యదర్శి అక్కల భద్రయ్య, మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, నాయకులు ఇల్లందుల మూగయ్య , దసరాపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువులను వేటాడితే కఠినంగా శిక్షిస్తాం

**ప్రజాపక్షం/వాజేడు:** అడవి జంతువులను వేటాడే ఉద్దేశంతో అటవీ ప్రాంతంలో, పంట చెనుల వద్ద కరెంటు తీగలను అమర్చి జంతువులను వేటాడితే కఠినంగా శిక్షిస్తామని వాజేడు మండల పరిధిలోని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎవరైనా కరెంటు తీగలను అమర్చినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించినారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు గురువారం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భువనపల్లి గ్రామంలో గ్రామస్థులలతో మాట్లాడి వారికీ తగు సూచనలు ఇచ్చారు. జంతువులను వేటాడే ఉద్దేశంతో అటవీ ప్రాంతంలో పంట చేనులు వద్ద కరెంటు తీగలను అమర్చడం వలన జరిగే ప్రమాదాల గురించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేదలకు సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని మండలగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలుచేయాలనే ఉద్దేశ్యంతో గ్రామసభలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ గీత, పంచాయితి కార్యదర్శి నరేష్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు డ్యాగల రాజశేఖర్, ఉత్తెపు సత్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

**కొడకండ్లలో..** పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కొడకండ్ల తహశిల్దార్ కోల చంద్రమోహన్ అన్నారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా మండల కేంద్రంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమోదించేందుకు నిర్వహించిన గ్రామసభలో తహశిల్దార్ పాల్గొని మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందించడం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్, ఇందిరమ్మ కమిటి సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సంక్షేమ పథకాలలో నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా ప్రభుత్వ పథకాలు పేదలకు అందేవిధంగా గ్రామసభలు, వార్డులను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామం, పట్టణంలోని 15, 17, 18, 19, 20, 21 మున్సిపల్ వార్డులలో గ్రామసభలు, వార్డు సభలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణరెడ్డి, నాయకులు వేణుమాధవ్, దాసరి శేఖర్, మాజీ ఎంపీటీసీ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో గందరగోళం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హత కల్గిన పేర్లు లేకపోవడంపై గ్రామసభలు గందరగోళంగా మారి అధికారుల తప్పిదాలను నిలదీస్తున్నారు. ఇళ్ళు నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు చెందాల్సిన ఇందిరమ్మ పథకంలో వీరిని గాలికి వదిలేసి, ఆర్థిక స్తోమత కలిగిన అనర్హులకు పెద్ద పీట వేయడంతో గ్రామసభల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంల అనర్హులకు చెందిన కొంతమంది లబ్దిదారుల పేర్లు ఉండటంతో అధికారుల పనితీరుపై ప్రజల నుండి తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటి జిల్లా ఇంచార్జిగా ఎలమకంటి నాగరాజును ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. హైదరాబాద్‌లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ పాల్గొని జిల్లా ఇంచార్జిగా నాగరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్‌గౌడ్, అజయ్, గౌసుద్దీన్, మహ్మద్ షేక్, రాజు, మెహరాజ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ.30లక్షలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు మండలంలోని జాకారం గ్రామానికి చెందిన పూజారి రజిత పొలంలో కరెంట్ షాక్‌కు గురై మృతి చెందగా ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి నివాసం మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం మృతికి గత కారణాలను అడిగి తెలుసుకున్న ఆమె మహిళా రైతు కరెంట్ షాక్ మూలంగా పొలంలో మృతి చెందడం చాలా బాధాకరమని, మృతురాలి కుటుంబానికి రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/ కొండాపూర్ :**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఆత్మకమిటీ చైర్మేన్ ప్రభు అన్నారు. గురువారం మండల పరిధిలోని తొగర్పల్లిలో ప్రజాపాలన గ్రామ సభను ఆయన ప్రారంభించారు. ఇండ్లు, రైతు భరోసా, కొత్తరేషన్ కార్డుల , ఆత్మీయ భరోసా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన సభలో పేదలైన అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆత్మకమటీ చైర్మేన్ తోపాటు డిప్యూటీ తహసీల్దార్, మర్రి ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి నర్సమ్మ కాంగ్రెస్ నాయకులు శ్రీదర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయ సాదన కోసమే జాబ్ మేళా

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** తన తండ్రి మాజీ మంత్రి మహమ్మద్ షీరీదోద్దీన ఆశయ సాదన కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రైండ్స్ కళ్యాణ మండపంలో మహమ్మద్ ఫరీదోద్దీన్ మెమోరియల్ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని తన సోదరి డాక్టర్ ఆపియా తంజింతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చుట్టు పక్కల ఉన్నటు వంటి వారు కూడా సుఖసంతోషాలతో ఉండేటట్లు చూసుకోవాలని తన తండ్రి కుటుంబ సభ్యులతో చెప్పారన్నారు. నియోజకవర్గంలోని యువతి ,యువకులకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా ఏదిగేలా కృషి చేయాలని సూచించేవారన్నారు. ఈ జాబ్ మేళాకు వివిధ పరిశ్రమల నిర్వాహకులు హెచ్ ఆర్ సిబ్బంది పంపించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 110 పరిశ్రల నిర్వాహకులు 600 మంది యువకులకు ఉద్యోగాలు కోసం ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇందులో 360 మంది యువకులకు స్పాట్లోనే నియామక పత్రాలను అందజేశారు.



# ప్రజల క్షేమం కోసమే ప్రజా పాలన

**ప్రజాపక్షం/మంగపేట:** ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాం బశివరెడ్డి అన్నారు. గురువారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆమని అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలతో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పని చేస్తుందని గుర్తుచేశారు. అన్ని కులాలకు అన్ని మతాలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, అంతేకాకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రత్యేక కోటాలో ఇళ్లు మంజూరు అవుతాయనితెలిపారు. గ్రామసభలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల పంచాయతీరాజ్ శాఖ అధికారిణి మమత, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ ఏసుపాదం, జిపి ప్రత్యేక పాలనాధికారిణి విజయలక్ష్మి ఉన్నారు.

# నేటితో ప్రజా పాలన గ్రామసభలు ముగింపు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలంలోని మండల కేంద్రంతో పాటు చల్మెడ, కల్వకుంట, నందిగామ గ్రామాలలోవివిధ శాఖల అధికారులు ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో తహసిల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ చేపట్టారు. ఈ గ్రామసభలో రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యం లేని భూములు 70 ఎకరాలు ఉన్నాయని అట్టి వారి పేర్లు చదివి వినిపించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కు లిస్టులో పేరు రాలేదని గ్రామస్తులు ఆందోళన చేయడంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి నాలుగు పథకాల లో భాగంగా అర్హులైన వారందరికీ పథకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకాలలో పేర్లు రానివారు మళ్లీ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమ్య, కార్యదర్శులు నర్సింలు, ప్రశాంత్ గౌడ్, నాగలక్ష్మి, మమత, రాము, గీతాంజలి, నాయకులు పంజా మహేందర్, మారుతి, నసీరుద్దీన్, వెంకటేష్ గౌడ్, రాజిరెడ్డి, గాండ్ల విట్టల్, రాజేందర్ గౌడ్, చల్మెటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు. గురువారం గోమారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామసభకు వచ్చిన అదికారులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక సభ మధ్యలో నుంచి అధికారులు వెళ్లిపోవడం ఏమిటని మండిపడ్డారు. మధ్యలోనే వెళ్లిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హనుమంతురెడ్డి, భిక్షపతిరెడ్డి, కుంట లక్ష్మణ్, వడ్ల భిక్షపతి, రామకృష్ణారెడ్డి, ముత్యంరెడ్డి, కుంట నగేశ్, కాముని నవీన్, రాకేశ్ రెడ్డి, దేవేందర్, శైలేందర్‌గౌడ్, కుంట రవీందర్ ఉన్నారు.

## 36 పంచాయతీలలో సజావుగా గ్రామసభలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడానికి గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ డిఎల్‌పిఓ సురేష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేట లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో 36 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు సజావుగా జరగాయన్నారు. గత రెండు రోజులుగా మండలం లోని 24 గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించగా వివిధ పథకాల కోసం 771 అర్జీలు వచ్చాయని ఇందులో నూతన ఆహార భద్రత కార్డు 241, ఆహార భద్రత కార్డులో కుటుంబ సభ్యుల చేర్పుల 101, ఆహార భద్రత కార్డు ఉండి మృతి చెందిన వారి కార్డు తొలగింపు 43, ఇందిరమ్మ ఇళ్లు 126, పెంకుటిల్లు ఉండి ఇందిరమ్మ ఇళ్లు కోసం 98, గృహ నిర్మాణం కోసం స్థలం ఉన్న ఇళ్ళు నిర్మాణం కోసం 91, స్థలం లేని ఇందిరమ్మ ఇళ్లు కోసం 24, ఆత్మీయ భరోసా పథకం కోసం 41, రైతు భరోసా పథకం కోసం 6 అర్జీలు గత రెండు రోజుల గ్రామ సభలలో అర్జీలు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హతగల లబ్ధిదారులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తున్నామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి నయీం చదవి వినిపించారు. ఎంపీడీవో విష్ణు వర్ధన్, తహాసిల్దార్ సతీష్, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈఓ రజిత, జనార్ధన్ అభిలాష్,అధికారులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రామసభ రచ్చ రచ్చ

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలో ఆందోళనలతో కొన్న సాగుతున్నాయి. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో నిర్వహించిన గ్రామసభ నాయకుల వావిబాదం ప్రజల ఆగ్రహం అధికారుల నిలదీతతో రచ్చరచ్చగా జరిగింది. గ్రామ సభకు మహిళలు ప్రజలు అధికంగా హాజరు కాగా అధికారులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాను చదివి వినిపించారు. దీంతో ఈ జాబితాలో అర్హుల ప్రజల కంటే అనర్హుల అధికంగా



ఉన్నారని అధికారులు ఏం సర్వే చేశారని ప్రజలు నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి వారికి పథకాలను అందించాలని టిఆర్ఎస్ బిజెపి నాయకులు తో పాటు ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు కలగజేసుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ పథకా అమలు చేశారని మాయమాటలు చెప్పి బబ్బున్ కట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అలాగే టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ వాగ్వివాదానికి దిగడంతో గ్రామసభ కాస్త పార్టీల నాయకుల బలాబలాల ప్రదర్శనగా మారింది. ఇప్పటికైనా పథకాలు అందించి మాట నిలబెట్టుకోవాలని మండి పడ్డారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల వాగ్వాదం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం త్వరలో అమలుచేయబోయే రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్దిదారుల ఎంపిక చేసేందుకు గురువారం మండల కేంద్రంతో పాటు గోమారం పలు గ్రామాల్లో గ్రామసభలలో బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పథకాలు అనర్హులకు ఇస్తున్నారని అధికారులను నిలదీశారు. గోమారంలో వ్యవసాయాధికారులు, విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండడం లేదన్నారు. గ్రామసభకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎంపీడీఓ గ్రామసభ నిర్వహించకుండా వెళ్లిపోయారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం డౌన్ సీఎం డౌన్ అంటూ నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు ఇరుపార్టీ నాయకులను పంపించేశారు.

## ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు

**ప్రజాపక్షం/గజ్వేల్:** రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం గౌరారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లు, యువత, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, సీటు బెల్టు వినియోగించాలని, హెల్మెట్ ధరించాలని, అతివేగం పనికిరాదని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దనీ, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే వాహనం నడిపే సందర్భంలో డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, ఆర్ సి తదితర పత్రాలు వెంట ఉంచుకోవాలని వివరించారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి

**ప్రజాపక్షం/గజ్వేల్:** నెహ్రూ యువ కేంద్ర సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గజ్వేల్ కేజీబివి ఉన్నత పాఠశాలలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ నిర్వహించారు. సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, జాతీయ యువ జన అవార్డు గ్రహీత దేశ బోయిని నర్సింలు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. భవిష్యత్ తరాలకు ఆయన విలువలను పాటించేలా ఈ రోజు స్ఫూర్తినిస్తుందని పిలుపునిచ్చారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు నాగరాజు గౌడ్, బాల కృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 25న చలో సిద్దిపేట

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించబోయే వేల గొంతులు, లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు కార్యక్రమానికి మద్దతుగా జనవరి 25న సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి బిజేఆర్ విగ్రహం వరకు వేలాది మంది, వేలాది డప్పులు, వేల గొంతులు, లక్ష డప్పుల సిద్దిపేట మెదక్ జిల్లాల సన్నాహక మహా ప్రదర్శన జరగనుంది. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పాల్గొనుండగా, కార్యక్రమ విజయవంతం కోసం అన్ని గ్రామాల నుండి మాదిగ, ఉప కులాలు అలాగే ఎస్సీ వర్గీకరణ సమర్థించే ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓసి మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ శనిగరి రమేష్, నాయకులు బొంది స్వామి, పోసాని పల్లి రాజు, చిన్నరాజు గారి కిషన్, నవీన్, ప్రసాద్, సంపత్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం అత్యంత ప్రమాదకరం

నూతన జాతీయ విద్యావిధానం రద్దుకు విద్యార్థులు ఉద్యమించాలి : ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ఫిబ్రవరి 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్ పిలుపునిచ్చారు. గురువారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా జెరిపోతుల జనార్దన్ మాట్లాడుతూ కేంద్ర మోదీ సర్కార్ జాతీయ నూతన విద్యావిధానం 2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆదిపత్యంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ విద్య కేంద్రీకరణ, కార్పోరేటికరణ వ్యాపారికరణ, కషాయికరణను ప్రోత్సహించే నిర్ణయాలు చేస్తుందన్నారు. దేశంలో నూతన విద్యావిధానం పేరిట యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే ప్రయత్నం కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటికరణ, ప్రైవేటికరణ కమర్షలైజేషన్, కషాయికరణ చేస్తుందన్నారు. ఇందుకు నిదర్శనం మొన్న విడుదల చేసిన యుజిసి ప్రతిపాదనలన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేసేందుకు తీసుకుంటున్న చర్యలని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండ జీడిపిలో 6శాతం నిధులు కేటాయించకుండ ఏలా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తారని ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవటం, ఖాళీలు భర్తీ చేయకుండ ఉండటం, యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండ చేయటంపై ఉద్యమించాలని కోరారు. నూతన జాతీయ విద్యావిధానంలో పేదవారికి



ఉచిత విద్య లేనట్లేనని ఆయన తెలిపారు. పాఠ్యపుస్తకాల్లో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను తొలగించి దాని స్థానంలో బ్రిటీష్ ముస్కర్లకు తొత్తుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్గేవార్ వీరసావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చటంపై అంతర్యం ఏంటని ప్రశ్నించారు. జాతీయ నూతన విద్యావిధానం రద్దుకు విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల నరేష్, సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్,నాయకులు బానోతు నవీన్, జనిత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## పేటలో మూడో రోజు ప్రజాపాలన

ప్రజాపక్షం/ సదాశివపేట: సదాశివపేటలోని 19వ వార్డులో మూడో రోజు ప్రజాపాలన కొనసాగింది ఈ సందర్భంగా పట్టూరి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వ పాలన గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కంది కృష్ణ, కౌన్సిలర్ విశ్వనాథం వార్డు ఆఫీసర్ జ్యోతి, ఆర్పి కిర్మణ్మయి బరాడి శివ మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం

## టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

ప్రజాపక్షం/ సదాశివపేట: గురువారం ఉదయం 12 గంటలకు మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో మార్కుఫెడ్ ద్వారా నాఫెడ్ వారిచే కందుల కొనుగోలు కేంద్రం డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రం సదాశివపేట నందు టజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవము గావించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిడిసి చైర్మెన్ గడిల రామ్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మెన్, సి.ప్రభు, ఏఎంసి చైర్మన్ సాదాకుల కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కంది కృష్ణ మంజీరా రైతు సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, రైతు సంఘం సెక్రటరీ రవీందర్ ,మార్కెట్ డైరెక్టర్ శివకుమార్ ,మధుకర్ రెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ రాములు ,డిసిఎంఎస్ స్టాఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించాలి

సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్



ప్రజాపక్షం/బెజ్జంకి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ పథకాల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేయకూడదని అన్నారు.అర్హులైన వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో అధికారులు నమోదు చేసుకున్నా గ్రామ సభలో అధికారులు విడుదల చేసిన చేసిన జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు

ప్రజాపక్షం/బెజ్జంకి : ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఉపయోగపడుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్ అన్నారు.గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన దీటి బాలవ్వకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 43 వేల రూపాయాల సిఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులతో కలిసి బాధితురాలికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బైర సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను ఆహ్వానించిన కురుమ సంఘం నాయకులు

ప్రజాపక్షం/కొహెడ: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కొహెడ మండల కురుమ సంఘం నాయకులు కలిసి, ఈనెల 27 తేదిన చేపట్టే తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహ నిర్మాణం భూమి పూజ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ కోనే శేఖర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ వారి ఆహ్వానాన్నికి సానుకూలంగా స్పందించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహంను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారని, తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నా



రని అన్నారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం పాలకమండలి ధర్మకర్త చిగిరి కొమురయ్య, కురుమ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, ప్రధాన కార్యదర్శి కూకట్ల శ్రీశైలం, సహాయ కార్యదర్శి మీస కొమురయ్య, కార్యవర్గ సభ్యులు చిగిరి రాజ మల్లయ్య, నూనె బీరేష్, దయ్యాల బాలయ్య, వెంకటయ్యాలు పాల్గొన్నారు.

## సురభిలో నవజాత శిశువుకు అత్యాధునిక చికిత్స



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పట్టణానికి చెందిన హరిప్రియ ఏడు నెలలకే డెలివరీ అయి కేజీ బరువుతో పుట్టిన శిశువుకు అత్యాధునిక చికిత్స అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పిడియాట్రిక్ వైద్యులు తెలిపారు. గురువారం సురభి హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణానికి చెందిన హరిప్రియ,రామకృష్ణ దంపతులకు పుట్టిన శిశువుకు హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్‌లో చికిత్స అందించిన తర్వాత కొన్ని ఇబ్బందుల వలన వారు అక్కడి నుండి సురభికి తీసుకురావడంతో సురభి వైద్య బృందం చేరదీసి కంగారు మదర్ కేర్ సెంటర్‌లో నవజాత శిశువుకు అత్యాధునిక చికిత్స అందించి సాధారణ స్థితికి తీసుకొచ్చామన్నారు. ప్రస్తుతం శిశువు బరువు 1.5కేజి బరువు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం శిశువు తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో రోజుకు 20 వేల రూపాయల చొప్పున అడిగారని కానీ సురభి ఆసుపత్రిలో కేవలం 10 శాతం రూపాయలతో పూర్తిస్థాయి ట్రీట్మెంట్ అందినదని తెలిపారు. నాణ్యమైన చికిత్స అందించిన సురభి వైద్య బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సురభి ఆసుపత్రిలో అత్యాధునిక సేవలు అతి తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు అందిస్తామని,సిద్దిపేట పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ డైరెక్టర్ రాంప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ దినేష్,కరుణాకర్,పిడియాట్రిషన్ హెచ్ఓడి డాక్టర్ శివరామచారి,డాక్టర్లు సందీప్, ఆకాష్, శ్రీలక్ష్మి ,అఖిల,మెనేజ్మెంట్ పర్సన్ సురభి వెంకటేశ్వరరావు, పిఆర్ఓ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/కొహెడ: సిద్దిపేట: జిల్లా కొహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో క్రియాశీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ సేవలు మరవలేనివని, నిష్కలంక దేశభక్తుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అని, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని, పాఠ్యపుస్తకాల్లో సుభాష్ చంద్రబోస్ చరిత్రను విస్తృతపరచాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సాయి కృష్ణ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, పెరుగు నరేందర్‌రెడ్డి, వలస సుభాష్ చంద్రబోస్, మంద మల్లేశం, గుగ్గిళ్ళ శ్రీనివాస్, గోవింద్ సురేష్, తిరుపతిరెడ్డి, కోనే శేఖర్, మంద సురేష్, కుమారస్వామి, వేల్పుల లక్ష్మీ నారాయణ, వేల్పుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలి

జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలు చేపట్టాల్సిన జాగ్రత్తలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా వైద్యాదికారి గాయిత్రి దేవి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ,ఇద్దరు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. శిక్షణ పొందిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉపాధ్యాయులు ఆయా మండలాలలో ప్రతి పాఠశాల నుండి ఇద్దరు మధ్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇద్దరు ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారు ఆయా పాఠశాలలో విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణలో పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబందించి 16 మాడ్యుల్స్ పై నిర్వహించినట్లు తెలిపారు. విద్యాశాఖ తరఫున నలుగురు మాస్టర్ ట్రైనర్ తోకలిసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో చిత్రీకరణపై విమర్శలు

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో గత సోమవారం జరిగిన మధుప్రియ భక్తి పాట చిత్రీకరణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఆలయ నిభందనలు అతిక్రమించి గర్భాలయంలో పాట చిత్రీకరించిన విషయం పలు విమర్శలకు దారి తీయగా ఆలయ అధికారులు విధుల్లో ఉన్న ఆలయ అర్చకునికి నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. శృంగేరి పీఠాధిపతులను ఆహ్వానం పలికేందుకు వెళ్ళినట్లుగా ఈఓ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటనలో స్పష్టత కనిపించడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా ఆయన శృంగేరి పీఠం వెళ్ళిన సమయంలో ఆలయ భాధ్యతలు కార్యాలయంలో పని చేసే ఎవరికో ఒక ఉద్యోగికి అప్పగించి ఉంటాడని, భాధ్యతలు అప్పగించిన కార్యాలయ ఉద్యోగిని మొదటి చర్యగా నోటీసు జారీ చేయకుండా ఉద్యోగిని వెనకేసుకొచ్చి సానుకూల వైఖరి ప్రదర్శించిన ఆలయ అధికారులు అర్చకుడిని బలి పశువును చేసారనేది స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. గర్భాలయంలో మధుప్రియ పాట చిత్రీకరణ సమయంలో సదరు కార్యాలయ ఉద్యోగి అక్కడే ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ అధికారులు మాత్రం ఆ ఉద్యోగిని కాపాడేందుకు ఆలయ అర్చకుడిని టార్గెట్ చేసినట్లు స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## అర్హులందరికి పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని హరిదాస్ పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికి అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులను గుర్తించి వారికి అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్‌లోని సుభాష్ యూత్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ దండి రవీందర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. నాయకులు దామెర సత్యం, బొలుమల్ల సదానందం, పటాకుల భూమయ్య, మంత్రి రవి, పాంద్రాలింగమూర్తి, కృష్ణలున్నారు.

## గీర్వాణి పాఠశాలలో

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో సుభాష్ చం ద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తిలత, పాఠశాల కోఆర్డినేటర్లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగామాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరిచందన, కీర్తి ప్రియ, అక్షయ,అనూషలున్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సంధర్భంగా పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వారి త్యాగం మరువలేమన్నారు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పళూరి ప్రసాద్, చికట్ల పురుషోత్తం, ఆకుల సురేష్, జహంగీర్, కనకయ్య, రజాక్, గడమల్ల గంగారం, ఇరుకుల్ల సంతోష్, బండారి రాజేష్, గొల్లె సంపత్, కళ్యాణపు శ్రీనివాస్, తదితరులున్నారు.

## మండల వస్త్రోత్పత్తి సంఘం నియామకం

### అధ్యక్షుడిగా ఇప్పనపల్లి రాజేశం



**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల వస్త్రోత్పత్తి సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక మార్కండేయ దేవాలయంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎన్నం మునీందర్, అధ్యక్షునిగా ఇప్పనపల్లి రాజే శం, ఉపాధ్యక్షులుగా మెరుగు ఓదెలు, ఎలిగేటి శ్రీనివాస్, ఎలిగేటి గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల మల్లేశం, కోశాధికారిగా కట్ల నాగరాజు, సహాయ కార్యదర్శులు అనుమండ్ల లక్ష్మి రాజం, కట్ల మల్లేశం, చెట్టిపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు కొక్కుల కృష్ణ హరి తదితరులు ఎన్నికయ్యారు.

## చెరువులోని కరెంటు మోటార్లు తొలగించాలని ఆందోళన



**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల పరిధిలోని రాగంపేటలో ఉన్న చెరువులో వేసిన కరెంటు మోటార్లను తొలగించాలని పలువురు మత్స్యకార రైతులు ఆందోళన చేశారు. ఈ మేరకు మత్స్యకారులు చెరువు వద్దకు వెళ్లి కరెంటు మోటార్లను తొలగించాలని ప్రయత్నం చేయగా సంఘటన స్థలానికి చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. రైతులు మత్స్యకారులు ఆందోళన చేయవద్దని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. చెరువులోని నీటిని దేశాయిపేట, లక్ష్మీ పూర్ తదితర గ్రామాలకు నీటిని తరలిస్తున్నారని, దాని వల్ల చెరువులో నీరు తగ్గి చేపల ఎదుగుదల తగ్గుతుందని మత్స్యకారులు ఆందోళన చెందారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని ఎస్ఐ చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. అత్యంత సున్నితమైన సమస్య పట్ల చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్ఐ గొల్లపల్లి అనూష, ఇతర పోలీసు అధికారులు, ఆందోళనకారులు, రైతుల పట్ల చాకచక్యంగా పారదర్శకంగా వ్యవహరించి నీటి సమస్యను శాంతి భద్రతల సమస్యగా మారకుండా వ్యవహరించిన తీరు పట్ల మండంలోని పలువురు రాజకీయ నాయకులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## బిజెపి నాయకుల కుటుంబ సభ్యులకు బండి పరామర్శ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సీనియర్ బిజెపి నాయకుడు దేవిశెట్టి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం పరామర్శించారు. కరీంనగర్‌లోని గణేష్‌నగర్‌లోని వారి నివాసంలో వెళ్లి ఈ నెల 17న అనారోగ్యంతో మరణించిన నవీన్‌కుమార్ తల్లి దేవిశెట్టి రాజమణి(75) కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. రాజమణి మరణానికి తమ తీవ్ర సంతాపాన్ని మంత్రి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని కోరారు. రాజమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవిశెట్టి రాజమౌజ, ఐఅండ్‌పిఆర్ డిపార్టుమెంట్ జాయింట్ డైరెక్టర్ దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, హన్మాండ్లు, జయంత్ కుమార్, దేవిశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తులు

### - పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య తెలిపారు.గురువారం గౌరవ జిల్లా కలెక్టరు గారి ఆదేశాల క్రమం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్డిఓ బి. గంగయ్య గురు కులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2025–26 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ ఖమ్మం పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశా లు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్ లలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.మన పెద్దపల్లి డివిజన్ పరిధిలోని 11 గురుకులాల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు వచ్చే విధంగా పాఠశాలల్లోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆర్డిఓ తెలిపారు.

ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించే విధంగా తహసిల్దారులు పనిచేయాలని సూచించారు. ఫిబ్రవరి 1 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet. cgg.gov.in ను పరిశీలించాలని అన్నారు. గురుకులల్లో ప్రవేశాలకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని, మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 1800 5985459 ను సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో గురుకులాల జిల్లా ఇంఛార్జి అధికారి, సంబంధిత గురుకులాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా అనారోగ్యంతో ఇటీవలే కరీంనగర్ లోని అపోలో రీచ్ ఆస్పత్రి లో చికిత్స పొంది ఆరోగ్యం కుదుటపడడంతో స్వగ్రామానికి వచ్చిన చాంద్ పాషా ని ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు, తదితనేలే చాంద్ పాషా ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పూసాల సంపూర్ణ చారి, సల్వాల తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నినాదాలతో అవగాహన ర్యాలీ

ప్రజాపక్షం /సుల్తానాబాద్ ః దేశ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన మహోన్నత వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, యజమాన్యం పురవీధులగుండా నేతాజీ నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రజలకు నేతాజీ గురించి అవగాహన కల్పించేందుకు పబ్లిక్ ను నేతాజీ గురించి అడిగిన ప్రశ్నలకు పబ్లిక్ సరియైన సమాధానాలు ఇచ్చి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడారు.

## పెద్దమ్మ గుడికి విరాళం అందజేత

**ప్రజాపక్షం/రామగిరి ః** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ గ్రామపంచాయతిలోని కిష్టంపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామిపటేల్, ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు గురువారం 10 564/విరాళంగా అందజేశారు. ఈకార్యక్ర మంలో కొలిపాక రాజయ్య, యాదగిరి వెంకటేష్ తోడేటి మహేందర్, తోడేటి సమ్మయ్య పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణ ప్రజలు 202425 ఆర్థిక సంవత్సరము ముగుస్తున్నందున పట్టణ ఇంటి పన్నులు, నల్లబకాయలు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వ్యాపార సంస్థల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని,నూతనంగా ఇల్లు నిర్మించుకున్న వా రు ఇంటి నెంబర్ కొరకు మున్సిపల్ ఆఫీసు రా కున్న CDMA సైట్ నందు సెల్ఫ్ అసెస్మెంట్ ద్వా రా మీయొక్క రిజిస్ట్రేషన్ పత్రలు,మున్సిపల్ నుండి ఇంటి పర్మిషన్ పత్రలతో ఆన్లైన్ చేసుకున్నట్లయితే ఇంటినెంబరు కేటాయించపడుతుందని తెలిపారు.

## టిజిఎస్‌పి డిసిఎల్ కార్యదర్శికి సన్మానం



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** అలయన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిజిఎన్‌పిడిసిఎల్ (తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ) వరంగల్ పరిధి కంపెనీ సెక్రటరీగా ఎన్నికైన కొండూర్ శ్రీని వాస్‌ను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వాసుదేవ హాస్పిటల్‌లో, అలయన్స్ ట్రస్ట్ కరీం నగర్ వ్యవస్థాపక చైర్మన్ డా.శ్రీనివాస్ ఎలగందుల అధ్యక్షతన సన్మానం జరిగింది. ఈ కార్యక్ర మంలో ప్రముఖులు ఇంజనీర్ ఈద కుమారస్వామి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, చెర్మాల వెంకటేశ్వర్లు, కొంజెర్ల మహేష్, అల్లాడి శ్రీనివాస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## గడ్డివాని పల్లెలో గ్రామసభ



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ, ఆర్ఐ ఏఈవో, పంచాయతీ కార్య దర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లిస్టును గ్రామ ప్రజలకు వివరించారు. ఈ లిస్టులో పేరు రాని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన గురికాకుండా ఇప్పటినుంచి తిరిగి అప్లికేషన్ తీసుకుని లిస్టు ఫైనల్ చేస్తామన్నారు.

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు అన్నారు. జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింద న్నారు. నిజమైన లబ్దిదారుల ఎంపిక, పారదర్శకతకు ప్రాధాన్యత నిస్తూ గ్రామ సభల ద్వారా లబ్దిదారులను గుర్తించడం జరుగుతుం దన్నారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఉమ్మడి సందీప్, నాయకులు వేల్పుల ప్రశాంత్, నాగండ్ల నరేష్, గుర్రపు సంపత్ రెడ్డి, పర్లపల్లి విజయ్, కావటి తిరుపతి, తదితరులున్నారు.

## ఐవిహై పాఠశాలలో స్పోర్ట్స్ ఫియస్టా వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ సీతారాంపూర్‌లోని ఐవిహై పాఠశాలలో స్పోర్ట్స్ ఫియస్టా 2024–25 వేడుకలు గణతంత్ర దినోత్సవం సంధర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అసైన్‌మెంట్, రీజినల్ ఆఫ్ సౌత్ జిఆర్ ఎస్ సుధాకరన్ పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్ర జ్వలన చేసి ఒలంపిక్ టార్చ్‌ను వెలిగించి లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు. చైరన్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ ఫియస్టా మూడు రోజుల పాటు క్రికెట్, బాస్కెట్ బాల్, చదరంగం , అథ్లెటిక్ పోటీలు జరుగుతాయన్నారు. విధ్యార్థుల తల్లిదండ్రులకు దేశభక్తికి సంబంధించిన ఆటల పాటల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు.డైరెక్టర్ పసుల జయశ్రీ, ఉపాధ్యాయులు, పిఈటీలు, తల్లిదండ్రులున్నారు.

## ఆర్నకొండ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా గంగారాం

**ప్రజాపక్షం/చొప్పదండి :**చొప్పదండి మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగా రాంను నియమిస్తూ చొప్పదండి మండల కాంగ్రెస అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కౌన్సిలర్ పెరమాండ్ల గంగ య్య, నాయకులున్నారు.